- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

గురువారం
13-08-2026

సంపుటి : 01 సంచిక : 142 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 142 NAMASTEY MAHAAPRABHA

## పాక్ ఆర్మీ మారణకాండ.




- బలూచిస్తాన్‌పై అర్ధరాత్రి వైమానిక దాడులు..
- 28 మంది పౌరులు మృతి.. 17 మందికి గాయాలు
- మృతుల్లో 9 మంది చిన్నారులు, ఏడుగురు మహిళలు
- శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అనుమానం
- ఘటనపై స్పందించని పాక్ మిలిటరీ
- బలూచ్ ఉద్యమాన్ని అణచివేస్తున్న పాక్ ప్రభుత్వం
- మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నట్లు ఆరోపణలు
- గతంలోనూ పౌరులపై పాక్ ఆర్మీ దాడులు

03

### పాన్ మసాలా, గుట్కాపై ఏడాదిపాటు

## నిషేధం విధించిన కర్ణాటక



- పొగాకు, నికోటిన్ ఉత్పత్తులపై సర్కార్ కొరడా
- ఆగస్టు 10 నుంచి నిషేధం అమలు
- అమ్మకాలు, రవాణా, పంపిణీపైనా ఆంక్షలు
- తయారీ సంస్థలపై అధికారుల ప్రత్యేక నిఘా
- తనిఖీలు, నోటీసులు.. జరిమానాలకు రంగం సిద్ధం
- ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కీలక నిర్ణయం
- నిషేధిత ఉత్పత్తులపై సమాచారం ఇవ్వాలని సూచన
- పాన్ మసాలా ప్యాకేజింగ్‌పైనా కఠిన నిబంధనలు
- ప్లాస్టిక్, సింథటిక్ పాలిమర్ల వినియోగానికి నో
- అల్యూమినియం ఫాయిల్, మెటలైజ్డ్ లేయర్లపైనా ఆంక్షలు

03




## కేటీఆర్ అసత్య ప్రచారాన్ని మానుకోవాలి

- కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధరను తెలంగాణ రైతులకు చెప్పాలి
- భూకేటాయింపులు నిబంధనల మేరకే జరిగాయి
- హైటెక్ పాలసీతో హైదరాబాద్‌కు మేలు
- మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఆగస్టు 12( మహా ప్రభ )
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతనేది కూడా తెలంగాణ రైతులకు కేటీఆర్ చెప్పాలని అన్నారు. తాము కోటీన్నర రూపాయలకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 90 లక్షలకే ఇచ్చిందని, భూకేటాయింపులు నిబంధనల ప్రకారమే జరిగాయని స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ. 7.5 కోట్లకే ఇచ్చామని, కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో వెల్లడించాలని డిమాండ్ చేశారు. హైటెక్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని,

-మిగతా 3 లో



## వయసొచ్చిన పిల్లలు తల్లిదండ్రుల ఆస్తి కాదు..

- బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- తమ జీవితంపై నిర్ణయం తీసుకునే హక్కు వారికే: హైకోర్టు
- తనకు నచ్చిన వ్యక్తితో జీవించే హక్కు యువతికి ఉంది
- కుమార్తెను అప్పగించాలంటూ తల్లి హెబియస్ కార్పస్ పిటిషన్
- 17 ఏళ్ల వయసులో ఇంటి నుంచి వెళ్లిన యువతి
- పోలీసులు గుర్తించి తల్లికి అప్పగించినా.. మళ్లీ వెళ్లిపోయిన యువతి
- తన ఇష్టప్రకారమే అతనితో ఉంటున్నానని కోర్టుకు వెల్లడి
- యువతి నిర్ణయాన్ని గౌరవించిన నాగ్‌పూర్ బెంచ్
- అక్రమ నిర్బంధం రుజువు కాలేదన్న న్యాయస్థానం
- తల్లి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసిన బాంబే హైకోర్టు

న్యూఢిల్లీ ఆగస్టు 12( మహా ప్రభ )
: వయసొచ్చిన పిల్లలు తల్లిదండ్రుల ఆస్తి కాదని, వారు తమ జీవితంపై నిర్ణయం తీసుకునేందుకు పూర్తి స్వేచ్ఛ ఉన్న స్వతంత్రులని బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు నచ్చిన వ్యక్తితో జీవించేందుకు వెళ్లిన కుమార్తెను తమకు అప్పగించాలంటూ ఓ తల్లి దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. మేజర్ అయిన యువతి తన జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును కలిగి ఉంటుందని కోర్టు సమర్థించింది.నాగ్‌పూర్‌కు చెందిన ఓ యువతి 17 ఏళ్ల వయసులో ట్యూషన్‌కు అని చెప్పి ఇంటి నుంచి

-మిగతా 3 లో

### మిల్లర్లను

# వదలొద్దు!

**మిల్లర్ల నుంచి బకాయిలు వసూలు చేయాల్సిందే**

- బకాయిల వసూలుకు విధివిధానాల రూపకల్పన
- ధాన్యం నిల్వకు ఐదు నియోజకవర్గాల్లో సైలో బ్యాగ్ నిర్మాణాలూ
- మొండి బకాయిదారులుగా మారిన మిల్లర్లకు కేటాయించే ధాన్యాన్ని మహిళా సంఘాలకు కేటాయిస్తాం
- మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తాము
- పౌరసరఫరాల సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 12( మహా ప్రభ )
మిల్లర్లు బకాయిపడిన ధాన్యం విలువకు సంబంధించిన మొత్తాన్ని వసూలు చేయాల్సిందేనని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యాపార దృక్పథంతో మిల్లులు నడిపే వారితో సానుకూలంగా ఉంటామని, ఉద్దేశపూర్వకంగా ఎగవేతలకు ప్రయత్నించే వారితో కఠినంగా వ్యవహరిస్తామని సీఎం హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖపై ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎంసీఆర్ హెచ్ ఆర్డీలో బుధవారం సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం రూ.వేల కోట్ల బకాయిలకు అవకాశం ఇచ్చి.. తిరిగీ ఆ తప్పిదాన్ని తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికే బకాయిల వసూలులో కొంత పురోగతి ఉందని, అయితే ప్రతి ధాన్యం గింజకు చెందిన బకాయిని వసూలు

-మిగతా 3 లో





## షార్ట్ కట్స్ డేంజర్

- రీల్స్ యుగంలో సరైన మార్గంలో వెళ్లండి
- ప్రభావశీలురు అటూ ఇటూ లాగుతారు
- ఆరాధ్యనీయుల ఆత్మకథలు చదవండి
- జెన్‌జీకి ప్రధాని మోడీ పిలుపు
- జమిలీ ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి కోవింద్ గొప్ప సూచనలు చేశారు
- కోవింద్ ఆత్మకథను ఆవిష్కరించిన ప్రధాని

03

రీల్స్, షార్ట్‌కట్స్ ప్రభావంలో పడకుండా జీవితంలో సరైన మార్గాన్ని ఎంచుకోవాలని జెన్‌జీకి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథను ఆవిష్కరించిన సందర్భంగా యువత ఆరాధించే మహనీయుల జీవిత చరిత్రలను చదవాలని సూచించారు. మరోవైపు జమిలి ఎన్నికలపై కోవింద్ చేసిన కృషిని ప్రశంసించిన మోదీ.. ఢిల్లీలో జరిగిన ఓ వివాహ రిసెప్షన్‌లో రాజకీయ విభేదాలను పక్కనపెట్టి మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలతో సరదాగా ముచ్చటించారు. ఈ రెండు ఘటనలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి.

## జపాన్‌పైకి బాలిస్టిక్ మిస్సైల్ ప్రయోగించిన ఉత్తర కొరియా..



03

### నేడు కూకట్ పల్లిలో ఇందిరమ్మ

## టవర్స్‌కు శ్రీకారం

**కూకట్ పల్లిలో శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి**

- ఏడాదిలో గృహప్రవేశాలు జరిగేలా ప్రణాళిక
- కూకట్ పరిధిలో ఏడాదిలో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
- తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 8 వేల ఇళ్ల నిర్మాణం
- అర్హులైన పేదలకు పారదర్శకంగా లక్కీ డిప్ ద్వారా కేటాయింపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 12( మహా ప్రభ )
హైదరాబాద్ మహానగరంలో ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల కలలు సాకారం చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూకట్ పరిధిలో చేపడుతున్న ప్రతిష్టాత్మక ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి గురువారం సాయంత్రం కూకట్ పల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా

-మిగతా 3 లో

### మాది టి-హబ్

## మీది ఎ-హబ్..

**అనుముల హబ్స్ ఏర్పాటులో సీఎం రేవంత్‌రెడ్డి బిజీగా ఉన్నడు**

- అనుముల కొండల్‌రెడ్డిని ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీగా ప్రకటించాలి
- టెస్సెరాక్ట్ ఫ్యామిలీ రన్..డ్రైవ్ స్కామ్ జీరో ఎంప్లాయిస్.. జీరో ఇన్నోవేషన్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



హైదరాబాద్, ఆగస్టు 12( మహా ప్రభ )
'నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని ఎంతో కష్టపడి బీఆర్ఎస్ సర్కార్ టీ-హబ్‌కు రూపకల్పన చేసింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి కుటుంబ ప్రయోజనాల కోసం అనుముల హబ్స్ ఏర్పాటులో బిజీగా ఉన్నారు' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బుధవారం 'ఎక్స్' వేదికగా మరోసారి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నదమ్ముల భూ

-మిగతా 3 లో

# చంద్రబాబు విజనరీ లీడర్

**-ఎంపి కలిశెట్టితో రాష్ట్రపతి ముర్ము**



**న్యూఢిల్లీ, ఆగస్టు 12 మహాప్రభ**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసల జల్లు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని.. అభివృద్ధికి అసలైన చిరునామా అంటూ కొనియాడారు. ఏ పని చేపట్టినా అద్భుతంగా చేయడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. నిరంతర శ్రమ, దార్శనికత కలిగిన చంద్రబాబు.. నిజమైన అభివృద్ధికి చిరునామా అని అభివర్ణించారు. బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబం కలిసింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్‌కు 'అమరావతి' కాఫీ టేబుల్ బుక్‌ను ఎంపీ అందజేశారు. పుస్తకంలోని ఫొటోలను ముర్ము ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగానే ఏపీ సీఎంపై ప్రశంసల జల్లు కురిపించారు. అంతేకాకుండా, 'అప్పలనాయుడిని చూస్తుంటే నన్ను నేను చూసుకున్నట్లే ఉంది' అని రాష్ట్రపతి అన్నారు. పార్లమెంట్‌కు సైకిల్‌పై రావడం, 100 శాతం హాజరుపై ఎంపీని ద్రౌపది ముర్ము అభినందించారు.

# నషీరుద్దీన్ షా ఓ నక్క..

**-బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ కౌంటర్**




**న్యూఢిల్లీ: ఆగస్టు 12 మహాప్రభ**
బాలీవుడ్ నటుడు నషీరుద్దీన్ షాపై బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నషీరుద్దీన్ షాను నక్కతో పోల్చారు. సీజేపీ విద్యార్థుల ఉద్యమం పట్ల బాలీవుడ్ సరైన రీతిలో స్పందించలేదని కొన్ని రోజుల క్రితం నషీరుద్దీన్ షా కామెంట్ చేశారు. ఆ నిరసన ప్రదర్శనల పట్ల అనేక మంది సెలబ్రిటీలు మౌనంగా ఉన్నట్లు ఆయన ఆరోపించారు. అవసరం వచ్చినప్పుడే వాళ్లు మాట్లాడుతారని, కుక్క నోట్లో బొక్క ఉన్నప్పుడు మాట్లాడలేదని నషీరుద్దీన్ షా ఆరోపించారు. అయితే నటుడు నషీరుద్దీన్ షా వ్యాఖ్యలకు కంగనా రనౌత్ కౌంటర్ ఇచ్చారు. జార్ఖండ్‌లో జరుగుతున్న ఆందోళనల గురించి షా ఎందుకు మాట్లాడం లేదని ఆమె ప్రశ్నించారు.షా వ్యాఖ్యలపై పీయూష్ మిశ్రా చేసిన వీడియోను కంగనా షేర్ చేశారు. ఈ నేపథ్యంలో నషీరుద్దీన్ షాను నక్కతో పోల్చుతూ బీజేపీ ఎంపీ కామెంట్ చేశారు. ప్రతి ఒక్కరు ఎవరో ఒకరి దగ్గర కుక్కలాగ పడి ఉండటం నిజమే అని, నేను ఈ దేశం అన్నం తింటున్నానని, ఈ దేశ రక్షణ చూసుకుంటానని, దీని కోసం పోరాడుతానని, కానీ నషీర్ సాబ్ మాత్రం ఈ దేశంలో ఉంటూ పొరుగు దేశం కోసం పోరాడుతారని అన్నారు. నాకు తిండి పెడుతున్న దేశాన్ని నేను కాపాడుకుంటానని, దీని పట్ల గర్వంగా ఫీలవుతున్నానని, కానీ ఈ నేలపై తిండి తింటున్న నషీర్ మాత్రం పొరుగు దేశాన్ని రక్షిస్తున్నారని కంగనా రనౌత్ తన సోషల్ మీడియా పోస్టులో రాశారు.

### ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర నాలుగో వార్డ్ కౌన్సిలర్




**దేవరకద్ర ఆగస్టు 12 మహాప్రభ**
దేవరకద్ర మున్సిపాలిటీలోని 4 వా వార్డ్ కౌన్సిలర్ ఉమా రాజు త్రివర్ణ పతాక జెండాను తన ఇంటిపై ఎగరవేశారు దేవరకద్ర మున్సిపాలిటీ నాల్గవ వార్డు కౌన్సిలర్ ఉమా రాజు మాట్లాడుతూ దేశభక్తి జాతీయ ఐక్యత అఖండతకు ప్రతీకగా నిలిచే మన త్రివర్ణ పదాకానికి గౌరవం చాటుతూ ప్రతి ఇంటిపై తిరంగా ఎగరాలని మా నాయకుడు బిజెపి దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మా ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశాము అని ఉమా రాజు అన్నారు

# జిల్లా ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారుల తో సమావేశమైన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు, కాలువలు, నీటి పంపిణీ వ్యవస్థలపై సమగ్ర చర్చ..**

**-జూరాలకు వస్తున్న వరదను అధికారులు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచన..**

**-ఎత్తిపోతల ద్వారా నిరంతరం రైతులకు సాగునీరు అందించాలని అధికారులకు ఆదేశలు...**



**దేవరకద్ర ఆగస్టు 12 మహాప్రభ**
జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు (ఐఏబి )సమావేశంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించిన సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు, కాలువలు, నీటి పంపిణీ వ్యవస్థలపై ఇరిగేషన్ అధికారులతో జియంఆర్ సమగ్రంగా చర్చించారు.నియోజకవర్గంలోని( కోయిల్ సాగర్, సరళ సాగర్, శంకర్ సముద్రం) సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి, అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, రైతులకు విడుదల చేయవలసిన సాగునీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూరాలకు వస్తున్న వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని ఉంద్యాల పంప్‌హౌస్, భీమా ఫేజ్--1, భీమా ఫేజ్--2 ఎత్తిపోతల పథకాల ద్వారా కోయిల్ సాగర్, శంకర సముద్రం, సరళ సాగర్‌కు నిరంతరం తరలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే కోయిల్ సాగర్, శంకర సముద్రం, సరళ సాగర్ నీటి మట్టాలపై అధికారులతో సవివరంగా చర్చించి, ఆయా రిజర్వాయర్ల నీటి లభ్యతను రైతుల సాగు అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మోటర్లల్లో సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టి ఎత్తిపోతల పథకాలు నిరంతరాయంగా పనిచేసేలా చూడాలని అధికారులను కోరారు. కోయిల్ సాగర్, శంకర్ సముద్రం కాలువల ద్వారా నీటిని విడుదల చేసి, భూగర్భ జలాలు పెరిగేలా, బోర్లు రీఛార్జ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు రైతులకు సాగునీటి కొరత లేకుండా అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరును సమర్థవంతంగా వినియోగించుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే అధికారులను కోరారు

# ఎల్ నీనో పరిస్థితిలకు రైతులు జాగ్రత్త పడాలి..

**-సర్పంచ్ తోటకూర శ్రీనివాస్**



**పెద్ద వంగర ఆగస్టు 12 (మహాప్రభ)**
ఎల్ నినో పరిస్థితుల్లో తక్కువ నీటితో పండే పంటల సాగుపై దృష్టి పెట్టాలని అవుతాపురం గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ అధ్యక్షతన రైతులకు పంటలపై ఎల్ నినో ప్రభావం గురించి వ్యవసాయ శాఖ వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన వర్షాపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో రైతులు వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను వేసుకోవాలని మరియు రోజు రోజు ఉష్ణోగ్రత్త పెరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి జి స్వామి నాయక్ తెలియజేశారు. అదేవిధంగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నీటి ఎద్దడిని తట్టుకోవడమే కాకుండా భూసారాన్ని కూడా పరిరక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వయంగా తానే ముందు కు వచ్చి రైతులు కట్టు కునే డబ్బులను తన ఖర్చుతో పెసర విత్తనాలను రైతులకి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎం విశ్వశాంతి గ్రామ కార్యదర్శి పావని ఉప సర్పంచ్ మరియు రైతులు పాల్గొన్నారు

# మనోహరాబాద్ మండలం కల్లాకల్ లో జరిగిన హత్య ఘటనపై తీర్పు

**-భార్యతో చనువుగా ఉంటున్నాడని సహచర కూలీని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు**

**-రూ.2,000 జరిమానా విధిస్తూ ప్రధాన న్యాయమూర్తి నీలిమ తీర్పు**

**-శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసిన పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**




**మనోహరాబాద్, ఆగస్టు 12,( మహాప్రభ)**
భార్యతో చనువుగా ఉంటున్నాడనే అనుమానంతో సహచర కూలీని కర్రతో కొట్టి హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ ప్రధాన న్యాయమూర్తి నీలిమ తీర్పు వెలువరించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.
కేసు వివరాల్లోకి వెళితే.. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కల్లాకల్ గ్రామంలో బిట్టు కుమార్ (22) తన భార్య పూజా కుమారి, పిల్లలతో కలిసి శ్రీరామ్ పాండరీ నిర్మిస్తున్న ఇంటి వద్ద కూలీ పనులు చేస్తూ అదే ఇంటిలో నివాసం ఉంటున్నాడు.అదే ఇంటిలో మేస్త్రీగా పనిచేస్తున్న ప్రమోద్ పాశ్వాన్ (43) కూడా నివాసం ఉంటున్నాడు.
ప్రమోద్ పాశ్వాన్ తన భార్యతో చనువుగా ఉండటాన్ని బిట్టు కుమార్ గమనించి గతంలో రెండు మూడు సార్లు హెచ్చరించాడు.అయినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఆగ్రహానికి గురైన బిట్టు కుమార్, మరోసారి అలా ప్రవర్తిస్తే చంపాలని నిర్ణయించుకున్నాడు.
ఈ క్రమంలో 2024 నవంబర్ 16న సాయంత్రం బిట్టు కుమార్, ప్రమోద్ పాశ్వాన్ కలిసి సరుకులు తీసుకురావడానికి బయటకు వెళ్లి రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చారు. బిట్టు కుమార్ సరుకులను తన భార్యకు ఇచ్చి బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి ప్రమోద్ పాశ్వాన్ తన భార్య నడుముపై చేయి వేసి ఉండటాన్ని చూశాడు.
దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన బిట్టు కుమార్, ప్రమోద్ పాశ్వాన్‌ను ఎందుకు అలా చేస్తున్నావని ప్రశ్నించాడు. అందుకు ప్రమోద్ పాశ్వాన్ దురుసుగా సమాధానం ఇవ్వడంతో పాటు బిట్టు కుమార్‌ను తోసివేశాడు. దీంతో మరింత ఆగ్రహించిన బిట్టు కుమార్ మంచంపై ఉన్న కర్రతో ప్రమోద్ పాశ్వాన్‌పై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ప్రమోద్ పాశ్వాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం బిట్టు కుమార్ అక్కడి నుంచి పరారై పటాన్‌చెరువుకు వెళ్లాడు.
ఘటనపై మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అప్పటి కేసు దర్యాప్తు అధికారి సీఐ రంగకృష్ణ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి, కీలకమైన సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించారు.
పోలీసులు కోర్టుకు సమర్పించిన సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి నీలిమ, నిందితుడు బిట్టు కుమార్‌ను దోషిగా నిర్ధారించారు. అతడికి జీవిత ఖైదుతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో కోర్టు లైజనింగ్ అధికారులుగా ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ మహిపాల్ రెడ్డి కీలకంగా సహకరించారు.నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, పూర్తి స్థాయి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన దర్యాప్తు అధికారులు, కోర్టు లైజనింగ్ అధికారులు, సాక్ష్యాధారాల సేకరణలో సహకరించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే నారాయణ రెడ్డి



**ఆమనగల్లు, ఆగస్టు 12 మహాప్రభ**
: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
నియోజకవర్గంలోని ఆమనగల్లు,కల్వకుర్తి మున్సిపాలిటీల్లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రూ.80 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. ఇందులో ఆమనగల్లు కు రూ.30 కోట్లు, కల్వకుర్తికి రూ.50 కోట్లు కేటాయించాలని కోరారు.అలాగే పేదలు, లంబాడీలు అధికంగా ఉన్న నియోజకవర్గంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని గ్రామాలు, గ్రామపంచాయతీల్లో యూజీడీ నిధుల ద్వారా అభివృద్ధికి రూ.50 కోట్లు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలపై సీఎం సానుకూలంగా స్పందించి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు.

### అనారోగ్యంతో ఉన్న ,బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర ఆగస్టు 12 మహాప్రభ**
దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండ్ల శేఖర్ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో ఇటీవలే సర్జరీ పూర్తి చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారు నేడు చింతకుంటలో వారి ఇంటికి వెళ్లి మండ్ల శేఖర్ ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు

## ప్రజల ఇబ్బందులపై
# ఎస్పీ వెంటనే స్పందన

-దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు
-కొత్తపల్లి బ్రిడ్జి వద్ద రాకపోకలకు ఊరట
-ఏళ్లుగా ఇబ్బందులు.. మెదక్ ఎస్పీ చొరవతో పరిష్కారం




**పాపన్నపేట, ఆగస్టు 12( మహా ప్రభ )**
పాపన్నపేటకు వెళ్లే మార్గంలోని కొత్తపల్లి బ్రిడ్జి వద్ద బ్రిడ్జి నిర్మాణం జరిగినప్పటి నుంచి రహదారి దెబ్బతినడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను గమనించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ వెంటనే స్పందించారు. ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా రహదారిని బాగు చేయించాలని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్‌ను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు బ్రిడ్జి వద్ద దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అనుకూలంగా రోడ్డును ఏర్పాటు చేశారు. దీంతో చాలా కాలంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కొంత ఊరట లభించింది. సమస్యను గుర్తించి వెంటనే స్పందించి రహదారి మరమ్మతులు చేయించిన జిల్లా ఎస్పీకి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఊరంతా ఒక్కటై ఊగే పండుగ బోనం.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్

**పెద్దవంగర ఆగస్టు 12 (మహాప్రభ)**
పెద్దవంగరం మండలం వడ్డె కొత్తపల్లి ముత్యాలమ్మ పండుగలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ముత్తినేని రమాదేవి శ్రీనివాస్.వడ్డె కొత్తపల్లి గ్రామంలో ముత్యాలమ్మ పండుగను గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ముత్తినేని రమాదేవి శ్రీనివాస్ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంపై ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఐకమత్యంతో సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు.
ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.



## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేద కుటుంబాలకు భరోసా..!



**దేవరకొండ ఆగస్టు 12( మహాప్రభ )**
67,07,772 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చందంపేట, డిండి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. చందంపేట మండలానికి 59 చెక్కులు, డిండి మండలానికి 8 చెక్కులు.. మొత్తం 67 చెక్కులను రూ.67,07,772 విలువతో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించడమే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆడబిడ్డల వివాహాలను భారంగా కాకుండా సంతోషకరమైన వేడుకగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండలో ఘనంగా హన్మంతు వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ



**దేవరకొండ డివిజన్ఆగస్టు 12(మహా ప్రభ)**
దేవరకొండ: నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హన్మంతు వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు దేవరకొండ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీకి చెందిన 40 మంది పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్నా శైలజ--వెంకటేశ్వర్లు, దిండి మండలం ఎమ్మార్వో హన్మంతు శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై హన్మంతు వెంకటేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్మికులకు చీరలు పంపిణీ చేయడం ద్వారా సేవా భావాన్ని చాటుకున్నారని పలువురు అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ నిఘా నల్గొండ జిల్లా ప్రతినిధి రాపోలు మోహన్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

- శాలువాతో సత్కరించిన ఆర్టి ఐ ఎ ఎస్. రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్



**దేవరకొండ ఆగస్టు 12( మహాప్రభ )**
పోలీస్ నిఘా వర్గానికి చెందిన నల్గొండ జిల్లా ప్రతినిధి రాపోలు మోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ సొసైటీ (ఆర్టి ఐ ఎ ఎస్.) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర కిషన్ నాయక్ స్వయంగా మోహన్‌ను కలిసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్‌ను శాలువాతో సత్కరించి, ఆయన సేవలను అభినందించారు. విధుల్లో వారు చూపుతున్న అంకితభావం, నిజాయితీ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రాపోలు మోహన్ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చాట్ల రాములు తెలుగు పల్లి సర్పంచ్, దేవరకొండ పోలీస్ నిఘా ప్రతినిధి పులిజాల గోవర్ధన్. సీనియర్ జర్నలిస్టు జోసెఫ్. తదితరులు పాల్గొని రాపోలు మోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## దుర్గమ్మ సన్నిధిలో .. కార్మిక మంత్రి



**పాపన్నపేట, ఆగస్టు 12( మహాప్రభ )**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. బుధవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి భవాని మాతను దర్శించుకున్నారు. అర్చకులు మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేద కుటుంబాలకు భరోసా..! 67,07,772 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చందంపేట, డిండి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలిసి చెక్కులను పంపిణీ చేశారు.
చందంపేట మండలానికి 59 చెక్కులు, డిండి మండలానికి 8 చెక్కులు.. మొత్తం 67 చెక్కులను రూ.67,07,772 విలువతో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించడమే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తోందని తెలిపారు.
పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆడబిడ్డల వివాహాలను భారంగా కాకుండా సంతోషకరమైన వేడుకగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఉరివేసుకొని వ్యక్తి మృతి




**పెద్దవంగర ఆగస్టు 12 మహాప్రభ**
రంగు వెంకన్న తన సొంత ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామంలో ఆగస్టు 11 సాయంత్రం చోటు చేసుకుంది పెద్దవంగర మండలం ఎస్సై ప్రమోద్ కుమార్ ని వివరణ కోరగా
చిన్నవంగర గ్రామానికి చెందిన రంగు వెంకన్న (72) తన భార్య ప్రమీల ఇద్దరు కలిసి హైదరాబాదులో ఉంటున్న తన కొడుకు ఇంటి వద్దకు 10.08.2026 రోజున ఉదయం వెళ్లి, మర్నాడు తన భార్యను అక్కడే ఉంచి 11.08.2026 ఉదయం అతను ఒక్కడే తన స్వగ్రామానికి మధ్యాహ్నం తిరిగి వచ్చినాడు. మృతుడు గత ఆరు నెలల నుంచి ఆరోగ్యం బాగాలేక పక్షవాతం రావడంతో ట్రీట్మెంట్ పొందుతున్నాడని. నిన్నటి రోజున స్వగ్రామంలో ఇంటి వద్ద ఒక్కడే ఉండగా ఆరోగ్యం బాలేక జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లో ఫ్యాన్ బిగించే కొండకి తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుని కొడుకు రంగు యాకసాయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరిగిందని చెప్పారు.

## పాపన్నపేట మండల కేంద్రంలో
# ఘనంగా హార్గర్ తిరంగా ర్యాలీ

-మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి




**పాపన్నపేట, ఆగస్టు 12( మహా ప్రభ )**
భారత స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యావత్ భారతవని సంబరాలు చేసుకుంటున్న వేళ ప్రియతమ ప్రధాని, ప్రపంచం గర్వించ దగ్గ నాయకుడు నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి తెలిపారు.ఇందులో భాగంగా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాసు రాధా మల్లేష్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం రోజు పాపన్నపేట మండల కేంద్రంలో జాతీయ వాదులు,బిజెపి నాయకులు,ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మువ్వన్నెల జెండాలు చేత బూని పాపన్నపేట మండల కేంద్రం పురవీధుల్లో కవాతు ర్యాలీ నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం ఎంతోమంది భరతమాత బిడ్డల త్యాగాల ఫలితమేనని అందుకుగాను ప్రతి భారతీయుడు,యువత దేశభక్తిని పెంపొందించుకొని రాబోయే కాలంలో తమ వంతుగా దేశ కీర్తిని ఔన్నత్యాన్ని ఖండాంతరాలు దాటించే విధంగా ప్రతి ఒక్కరూ కృషిచేసి తమ తమ రంగాలలో రాణిస్తూ దేశభక్తిని కలిగి ఉన్నతమైన భారతీయ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బీకొండ రాములు నేత, రాష్ట్ర ఓబీసీ కార్య వర్గ సభ్యులు గడ్డం కాశీనాథ్,బీజేపీ జిల్లా నాయకులు సుభాష్ చందర్ గౌడ్,ఏంఎల్ఎన్. రెడ్డి,నాగభూషణం, మల్లేశం,బొక్కల భాగేష్, వడ్లభాగేష్,జిన్నగోపాల్, రాజు,చంద్రయ్య,సుంకరి కిష్టయ్య,నర్సింలు,వెంకట్, శ్రావణ్,గౌస్,జగదీష్ సంతోష్ గౌడ్,కనుకంటి విట్టల్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,అధ్యాపకులు గ్రామస్తులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా కామేపల్లి సైదులు

**దేవరకొండ ఆగస్టు 12 ( మహాప్రభ )**
బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ ఆకాష్ ఆనంద్ నాయకత్వాన్ని స్వాగతిస్తూ తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ అన్న సారథ్యంలో దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తాను.చీఫ్ జోనల్ ఇంచార్జ్ ఈశ్వర్ రవీందర్ నాయక్ కి, నల్లగొండ పార్లమెంటరీ ఇంచార్జ్ నల్ల ప్రసాద్ కి మరియు నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవి శంకర్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. బినాపై నమ్మకం ఉంచి బహుజన సమాజ్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడిగా నన్ను నియమించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



బినాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, దేవరకొండ నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, నీలి జెండాను దేవరకొండ గడ్డపై ఎగరేసే విధంగా కష్టపడి పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పార్టీని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను. ముఖ్యంగా నియోజకవర్గం ఉన్న , విద్యార్థులు మరియు యువతతో అనుసంధానం పెంచుతూ, బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలు, రాజ్యాంగ విలువలు మరియు సామాజిక న్యాయం గురించి విస్తృతంగా అవగాహన కల్పించేందుకు కృషి చేస్తాను.బి బహుజనుల హక్కుల కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తాను. నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను ఒక పదవిగా కాకుండా, ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించి నిజాయితీ, నిబద్ధతతో ముందుకు సాగుతాను. అని అన్నారు

# ఎల్లారెడ్డి ఓటరు జాబితాలో భారీ సవరణలు

**22,469 అనర్హ ఓట్లు గుర్తింపు.. ఆగస్టు 17న డ్రాఫ్ట్ జాబితా**

**ఎల్లారెడ్డి, ఆగస్టు 12,(మహాప్రభ)**
ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎల్లారెడ్డి ఆర్డీఓ రొద్ద ప్రభాకర్ అధ్యక్షతన బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఓటరు జాబితా సవరణ, ఫారాల డిజిటలైజేషన్, అనర్హ ఓట్ల గుర్తింపు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. ఆర్డీఓ తెలిపిన వివరాల ప్రకారం.. నియోజకవర్గంలో మొత్తం 2,28,503 ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, బీఎల్ఓ యాప్ ద్వారా వాటి 100 శాతం డిజిటలైజేషన్ పూర్తయింది. పరిశీలనలో 22,469 ఓటర్లు మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, డబుల్ ఓటర్లుగా గుర్తించారు. 9 కొత్త పోలింగ్ కేంద్రాలు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను విభజించి కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్డీఓ తెలిపారు. ఇందులో భాగంగా 9 కొత్త పోలింగ్ కేంద్రాలు ఆమోదించారు. గాంధారిలో 3, లింగంపేట్‌లో 3, నాగిరెడ్డిపేట్, సదాశివనగర్, ఎల్లారెడ్డిలో ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు



చేయనున్నారు.
మండలాల వారీగా గుర్తించిన వివరాలు అన్‌మ్యాప్ ఫారాలు: గాంధారి 792, లింగంపేట్ 291, నాగిరెడ్డిపేట్ 303, రాజంపేట 57, రామారెడ్డి 641, సదాశివనగర్ 912, తాడ్వాయి 185, ఎల్లారెడ్డి 569.
మరణించిన ఓటర్లు: గాంధారి 1,203, లింగంపేట్ 1,255, నాగిరెడ్డిపేట్ 903, రాజంపేట 342, రామారెడ్డి 656, సదాశివనగర్ 1,186, తాడ్వాయి 978, ఎల్లారెడ్డి 1,120.
శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు: గాంధారి 1,894, లింగంపేట్ 1,409, నాగిరెడ్డిపేట్ 944, రాజంపేట 480, రామారెడ్డి 1,112, సదాశివనగర్ 1,492, తాడ్వాయి 1,202, ఎల్లారెడ్డి 1,508.
డబుల్ ఓటర్లు: గాంధారి 799, లింగంపేట్ 1,201, నాగిరెడ్డిపేట్ 150, రాజంపేట 410, రామారెడ్డి 274, సదాశివనగర్ 972, తాడ్వాయి 560, ఎల్లారెడ్డి 363.
ఆగస్టు 17న డ్రాఫ్ట్ జాబితా:
ఆగస్టు 17న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. జాబితాలో పేరు లేకపోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సరైన పత్రాలతో ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో క్లెయిమ్ లేదా అభ్యంతరం దాఖలు చేసుకోవచ్చని ఆర్డీఓ సూచించారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 10న విడుదల చేయనున్నారు. సమావేశంలో తహసీల్దార్ ప్రేమ్‌కుమార్, గిర్దావర్ భరత్, ఎన్నికల సిబ్బందితో పాటు ఎంఐఎం తరఫున అబ్దుల్ రజాక్, బీజేపీ తరఫున మర్రి బాలకిషన్, నర్సింలు, మాజీ సర్పంచ్ దేవేందర్, సతీష్, బీఆర్ఎస్ తరఫున అట్కరి బబ్లు, కాంగ్రెస్ తరఫున మొహమ్మద్ అజ్హర్ తదితర వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వడ్డె కొత్తపల్లి ముత్యాలమ్మ పండుగలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ముత్తినేని రమాదేవి శ్రీనివాస్.






**పాలకుర్తి – 12 ఆగస్టు (మహప్రభ )**
వడ్డె కొత్తపల్లి గ్రామంలో ముత్యాలమ్మ పండుగను గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ముత్తినేని రమాదేవి శ్రీనివాస్ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంపై ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఐకమత్యంతో సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ముత్యాలమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## జాతీయ గంధ పాలకుల దినోత్సవం



**దేవరకొండ ఆగస్టు 12 ( మహాప్రభ )**
మునగల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), దేవరకొండలోని లైబ్రరీ విభాగం ఆధ్వర్యంలో గ్రంథాలయ శాస్త్ర పితామహులు డాక్టర్ ఆర్.ఎస్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గంధపాలకుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామవత్ రవి మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయంలో 14 వేలకు పైగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అలాగే గ్రూప్స్,సివిల్స్, విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమీ కోఆర్డినేటర్ సి. లింగమయ్య , గ్రంథాలయ విభాగం ఇన్చార్జ్ డా కె. రేణుక, మెంబెర్స్ కె.నాగరాజు, వి. యాదయ్య, ఎస్. నర్మదా దేవి, వి . వెంకటేష్, పి. కొండల్ తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు

# ఊరు ప్రజల చల్లంగా చూడు ముత్యాలమ్మ తల్లి....

**-కాంగ్రెస్ నాయకులు**




**పెద్దవంగర ఆగస్టు 12 మహాప్రభ**
మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో నేడు ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా నెమరుగొమ్ముల వేణు గోపాల రావు సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాలమ్మను దర్శించుకొని కొబ్బరి కాయలు కొట్టి, పసుపు కుంకుమలతో అర్చనలు చేసి, కుమ్మరి పూజారుల సమక్షంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరినీ సుఖసంతోషాలతో చల్లంగా చూసి,ఆయురారోగ్యాలతో ఉండేలా కాపాడాలని కోరారు. పాడి పంటలకు అవసరమయ్యే వర్షాలను సమృద్ధిగా కురిపించాలని వేడుకొన్నారు. గ్రామ ప్రజలు అందరు ఐక్యమత్యంతో, శాంతియుతంగా జీవించేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దంతలపల్లి రవి, సీనియర్ నాయకులు బండారి వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లు గణేష్, వార్డు సభ్యులు బొల్లు ఉషయ్య, చంద్రబోస్,పరుషరాములు, సతీష్, చట్టు యాకన్న, రావుల శ్రీను, ముత్తినేని వెంకన్న, పల్లపు శ్రీనివాస్, పల్లె కొమురమళ్ళు, బొల్లు వెంకన్న,విజయ్, వెంకటసోములు, సత్యం, సుధాకర్, యూత్ నాయకులు అజయ్, భీముడు (సాయి),వంశీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ఆగస్టు 12,(మహాప్రభ)**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లిలో అపరమేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కటింగ్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ యువతలోని ఉత్సాహం దేశ అభివృద్ధికి ఇంధనం అని, యువత దేశానికి వెన్నెముకని, వారి ఆలోచనలు దేశ భవిష్యత్తుకి బాటలు వేస్తాయని కాబట్టి ప్రతి సంవత్సరం ఇలాంటి వేడుకలు నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘం రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోల వెంకటేశ్వరరావు, అభిమానుల సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, అభిమానుల సంఘం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొల్లికొండ పిచ్చయ్య, కందర బోయిన భాను, గడ్డం లక్ష్మయ్య, మాతంగి వీరబాబు, మాతంగి రత్నం, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర గ్రామ ముదిరాజ్ సంఘం ప్రెసిడెంట్‌గా టి.సి శ్రీనివాస్





**దేవరకద్ర ఆగస్టు 12 మహాప్రభ**
దేవరకద్ర గ్రామం ముదిరాజ్ సంఘం ఎన్నికల్లో రాజమురి టి సి శ్రీనివాలు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో టిసి శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘానికి సేవ చేయడం ముదిరాజ్ సంఘం పెద్దలు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా టిసి శ్రీనివాస్. వైస్ ప్రెసిడెంట్ గా. సి రాజు సెక్రటరీగా. కాటికల కృష్ణయ్య. డైరెక్టర్లు. టి బుచ్చన్న. ట్రైలర్ ఉష అన్న. నరేష్. వి ఆంజనేయులు. ఎస్ వెంకట్ రాములు. సి చెన్నయ్య. పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు చట్టాలపై అవగాహన అవసరం

**- ఎల్లారెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం**

**-50 ఏళ్లకే రూ.5 వేల పింఛన్ ఇవ్వాలి..**

**-జీవితకాలం లేబర్ కార్డు కొనసాగించాలి**



**ఎల్లారెడ్డి, ఆగస్టు 12, (మహాప్రభ):**
భవన నిర్మాణ కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎల్లారెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అన్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని బీడీ కాలనీ సొసైటీ వద్ద బుధవారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం పోరాడిన కార్మిక ఉద్యమాల ఫలితంగా 1996 చట్టం ప్రకారం సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి లేబర్ కార్డు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుంచి నెలకు రూ.5 వేల పింఛన్ అందించాలని, 60 సంవత్సరాల తర్వాత లేబర్ కార్డు రద్దు చేయకుండా జీవితకాలం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భవనాల నిర్మాణ సమయంలో శిలాఫలకాలపై మేస్త్రీ పేరు కూడా పొందుపరచాలని కోరారు. సిమెంట్ దుమ్ము, ధూళి కారణంగా చిన్న వయసులోనే అనారోగ్యానికి గురవుతున్న నిర్మాణ కార్మికులకు ప్రత్యేకంగా ఈఎస్ఐ ఆసుపత్రి కార్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాన్సువాడ ఏఎల్ఓ (అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్) పరిధిలో నిజంగా పనిచేస్తున్న కార్మికులను విభజించి మోసం చేస్తూ నకిలీ లేబర్ కార్డులు, నకిలీ ప్రయోజనాలు ఇప్పిస్తున్న మధ్యవర్తులపై లేబర్ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మహామేస్త్రి మర్లు సాయిబాబు, మండల ఉపాధ్యక్షుడు పెద్దబాలి సాయిలు, కోశాధికారి దుర్గా సింగ్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కరీం, సలహాదారులు పోచయ్య, రామ్మోహన్, శివాజీ, ఏ.బాబు, చందర్, శ్యామ్, సత్యనారాయణ, పోలెపు ప్రతాప్‌రాజు, కార్యవర్గ సభ్యులు మానయ్య, తిరుపతి, జయరాములు, రఫిక్, బాల జానీ, సైదుల్, బాలయ్య, భాగయ్య, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ. ఎస్టి. కమిషన్ చైర్మన్‌ను కలిసిన ప్రజా హక్కుల సాధన సమితి అధ్యక్షులు పాలేం రాజ్

**దేవరకొండ ఆగస్టు 12( మహాప్రభ )**
నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఎస్సీ. ఎస్టి .ప్రజల సమస్య ల సమీక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని మర్యాదగా కలిసి ఎస్సీ ఎస్టీ సమస్యల మీద నిత్యం మీరు చేస్తున్న పోరాటం అభినందనీయమని బక్కి వెంకటయ్య ని ప్రశంసించిన ప్రజా హక్కుల సాధన సమితి



వ్యవస్థాపక అధ్యక్షులు తిరుగమల్ల షాలెమ్ రాజు. ఇట్టి కార్యక్రమంలో ఆయన వెంట స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కలకుంట్ల వినోద్ చారి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉప సర్పంచ్ ఫోరం నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం



తాడ్వాయి ఆగస్టు12 (మహాప్రభ)
కామారెడ్డి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన చాకలి మహేష్, జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అడ్వైజర్‌గా నియమితులైన దేమే గంగయ్య, జిల్లా కమిటీ సభ్యుడిగా ఎంపికైన ఎర్రపాడు ప్రభాకర్‌రెడ్డిని తాడ్వాయి మండల ఉప సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. జిల్లా స్థాయిలో మండల ఉప సర్పంచ్‌లకు ప్రాతినిధ్యం వహించే బాధ్యతలు దక్కడం పట్ల పలువురు ఉప సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా పనిచేస్తూ ఉప సర్పంచ్‌ల హక్కులు, సమస్యలను జిల్లా స్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండలంలోని అన్ని గ్రామాల ఉప సర్పంచ్‌లు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థాయి ప్రజా సమస్యల పరిష్కారానికి, స్థానిక సంస్థల బలోపేతానికి సమన్వయంతో ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను స్వాగతం పలికిన రామావత్ రమేష్ నాయక్




**దేవరకొండ డివిజన్ ఆగస్టు 12 (మహా ప్రభ)**
కొండమల్లేపల్లి మండలానికి బుధవారం.వచ్చినఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు కమిషన్ నెంబర్ నేనావత్ రాంబాబు నాయక్ కొండమల్లేపల్లి చౌరస్తాలో రామావత్ రమేష్ నాయక్ మరియు ఎస్సీ ఎస్సీ సంఘాల నాయకులు సాధారణంగా స్వాగతం పలికి శాల్వాతో సత్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం .ఈ కార్యక్రమంలో నాయకులు నేనావత్ కృష్ణ, నేనావత్ మధు, ఆదిరాల రమేష్, మూడవత్ జగ్రూ నాయక్, శంకర్ నాయక్, సైదులు,కోర్ర కోటేష్, బాలు, బాలకృష్ణ, అందుగుల నాగరాజు, అందుగుల కేశవులు తదితరులు పాల్గొన్నారు

## అనుమానాస్పద మృతిపై ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శ..

**-బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి..**





**దేవరకొండ ఆగస్టు 12 ( మహాప్రభ)**
కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నాగార్జున స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ శ్రీమతి కళ్లూరూప రెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ఆసుపత్రికి చేరుకొని ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి, ఘటనకు బాధ్యులైన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కొండమల్లేపల్లి సీఐని ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి వేమన్ రెడ్డి, చందంపేట మాజీ ఎంపీపీ ఏడుపుల గోవిందు యాదవ్, మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కోతి యుగంధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోట్ల జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా JNTUH యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ ఆగస్టు 12,(మహా ప్రభ)**
డివిఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జేఎన్టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలను తెలంగాణ హైదరాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో, విద్యార్థులు అట్టహాసంగా నిర్వహించగా, జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఉన్నంతధికారులు, డైరెక్టర్స్, ప్రొఫెసర్స్, తెలంగాణ జర్నలిస్ట్ లు, విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, విద్యార్థులు హాజరై జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జగన్ జన్మదిన సందర్భంగా జేఎన్టీయూహెచ్,యూనివర్సిటీ లైబ్రరీ ఆవరణంలో మొక్కను నాటడం జరిగింది, జగన్ మాట్లాడుతూ యూనివర్సిటీలో నేను జాయిన్ అయినప్పటినుండి ఇప్పటివరకు జన్మదిన సందర్భంగా మొక్కలు నాటుతూ వస్తున్నా అని తెలియజేసారు. ఈ సందర్భంగా పీపుల్స్ న్యూస్, ప్రజా వీక్షణం దినపత్రిక ఎండిడచైర్మన్ శ్రావణ్ కుమార్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సామాజిక వేత్త కేవీ ప్రసాద్ లు జగన్ ను శాలువా తో సత్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థి నాయకుడిగా వారి సమస్యలను పరిష్కరించడంలో చూపుతున్న చొరవ విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. చిన్నప్పటి నుండే ఎన్నో కష్టాలను ఎదుర్కొని, అణిచివేత నుండి ఎగసిన కొత్త యువ నాయకుడు జగన్ అని, రానున్న రోజుల్లో యువతకు



జగనే ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ నాన్ టీచింగ్ అసోసియేషన్ నాయకులు, ఉస్మానియా యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఆల్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ అసోసియేషన్ నాయకులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసరు తదనంతరం విద్యార్థి సంఘాల నాయకులు, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి నియోజకవర్గల ప్రెస్ క్లబ్ నాయకులు శేషరెడ్డి, సూర్య ఉదయం తెలంగాణ ఎడిటర్ షేక్ బాషా, వెలుగు దినపత్రిక రిపోర్టర్ ప్రశాంత్, , భగత్ సింగ్ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ కరణ్ సింగ్, విద్యార్థి నాయకులు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర సెక్రటరీ అరుణ్ రెడ్డి, సందీప్, సాయి రాజు, ధర్మతేజ, ఇడిగ దినకర్, బండి ప్రసాద్ రెడ్డి, ప్రణయ్, రూప్ సింగ్ నాయక్, సోను తదితరులు పాల్గొన్నారు. కాగా



ఎరవెల్లి జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు వివిధ ప్రాంతాల్లో అన్నదానాలు చేసి, పేదల ఆకలి తీర్చారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలో విద్యార్థులు మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియజేయగా, వివిధ జిల్లాల్లో డిప్లొమా స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు, స్టూడెంట్ జేఏసీ నాయకులు అభిమానులు కేక్ కోసి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.

# డిండి మండల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**-- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**-రైతులకు పట్టాలు.. ప్రతి గ్రామానికి తాగునీరు.. అర్హులందరికీ పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు -- మండల స్థాయి సమీక్షలో ఎమ్మెల్యే బాలు నాయక్**

**దేవరకొండ ఆగస్టు 12( మహాప్రభ)**
డిండి మండలంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. డిండి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో వివిధ శాఖల పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా “రెవెన్యూ శాఖ” అధికారులు అర్హత ఉన్న రైతులకు భూ పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కొత్తగా పట్టాలు పొందిన రైతులు అర్హతల మేరకు లిరైతు భరోసా, రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ‘డిండి మండలంలో అర్హత ఉన్న రైతులందరికీ పట్టాలు అందేలా చర్యలు తీసుకుంటాం. భూమి ఉన్న ప్రతి అర్హ రైతుకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం” అని ఎమ్మెల్యే తెలిపారు.

**“ఉపాధి హామీ పనులతో గ్రామాల అభివృద్ధి”**
ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని ఎమ్మెల్యే అన్నారు. “జలసిరి పనులతో పాటు గొర్రెలు, బర్ల షెడ్లు, పండ్ల తోటలు వంటి పనులను అర్హతలకు అనుగుణంగా గ్రామపంచాయతీ తీర్మానంతో చేపట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

**“డిండి ప్రాజెక్టు నీటిని పొదుపుగా వినియోగించాలి”**
డిండి ప్రాజెక్టు నుంచి ఇప్పటికే వ్యవసాయ అవసరాల కోసం నీటిని విడుదల చేశామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకొని పంటల అభివృద్ధికి సద్వినియోగం



చేసుకోవాలని సూచించారు.

**“ప్రతి గ్రామానికి తాగునీరు అందాలి”**
మిషన్ భగీరథ ద్వారా మండలంలోని ప్రతి గ్రామానికి నిరంతరంగా సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పైపులైన్లు, మోటార్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

**‘మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం”**
మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి, వారికి స్వయం ఉపాధి, జీవనోపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే అన్నారు.

**“అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్”**
వృద్ధాప్య పెన్షన్‌తో పాటు ప్రభుత్వం అందిస్తున్న వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, హెచ్ఐవీ బాధితులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు తదితర అర్హత కలిగిన వర్గాల పెన్షన్లకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.
“అర్హత ఉన్న ఏ ఒక్కరూ పెన్షన్‌కు దూరం కాకూడదు. అధికారులు అర్హులను గుర్తించి, నిబంధనల ప్రకారం పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలి” అని ఎమ్మెల్యే అన్నారు.

**“ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్ష”**
డిండి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే, ఇప్పటికే అధికారులు బాగా పనిచేస్తున్నారని, పెండింగ్‌లో ఉన్న కొద్దిపాటి ఇళ్లను కూడా త్వరలో పూర్తి చేయాలని సూచించారు. మండలంలో 45 గుడిసెలు ఉన్నట్లు అధికారులు గుర్తించారని, వాటికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే చర్యలు చేపడుతున్నామనిలిలి తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం స్లాబ్ ఏరియా 750 చదరపు అడుగుల లోపు ఉండేలా చూడాలని సూచించారు.

**‘పశుసంవర్ధక శాఖపై ప్రత్యేక దృష్టి”**
పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు పశువైద్య సేవలు, టీకాలు, పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ, పశుపోషణపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. పాడి, గొర్రెలు, మేకల పెంపకాన్ని ప్రోత్సహించి రైతుల ఆదాయం పెంచేలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

**నల్లగొండ--డిండి డబుల్ రోడ్డు పనులు**
లిహామ్ రోడ్డు పద్ధతిలో నల్లగొండ నుంచి డిండి వరకు డబుల్ రోడ్డు పనులను మొదటి విడతలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. రహదారి పూర్తయితే డిండి మండలంతో పాటు నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని అన్నారు.
డిండి మండల అభివృద్ధే మా లక్ష్యం. రైతులు, మహిళలు, పేదలు, విద్యార్థులు, కార్మికులు, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు” అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో డీఎల్పీవో, ఎంపీడీఓ, తహసీల్దార్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ సేల్ యాప్‌తో రైతులకు మరింత సులభతరం

**తాడ్వాయి ఆగస్టు12(మహాప్రభ)**
కన్కల్ రైతు వేదికలో బుధవారం రైతులకు Framework for Fertilizer Sale App పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి ఏఈఓ రాకేష్, రైతులకు యాప్ వినియోగం, ఎరువుల బుకింగ్ విధానంపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతుల మొబైల్ ఫోన్లలో యాప్‌ను ఇన్‌స్టాల్ చేయించి, దాని ద్వారా ఎరువులను ఎలా బుక్ చేసుకోవాలో అధికారులు ప్రత్యక్షంగా వివరించారు. రైతులు తమకు అవసరమైన అన్ని రకాల ఫర్టిలైజర్లను ఒకేసారి బుక్ చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా ఉంటుందని తెలిపారు. ఎరువుల కోసం రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించి, బుకింగ్ ప్రక్రియను మరింత సులభతరం చేయడమే యాప్ ఉద్దేశమని వివరించారు. రైతులు సాంకేతికతను సద్వినియోగం చేసుకుని ఎరువుల అవసరాన్ని ముందుగానే నమోదు



చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానాన్ని రైతులకు స్వయంగా చూపిస్తూ, వివిధ దశలను వివరించారు. వ్యవసాయ అవసరాలకు సంబంధించిన డిజిటల్ సేవలను వినియోగించుకోవడం ద్వారా సమయం ఆదా అవుతుందని అధికారులు పేర్కొన్నారు.
ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు
అదేవిధంగా రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ అధికారులు సూచించారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, పంట ద్వారా లభించే ఆదాయం, దీర్ఘకాలిక ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. నీటి వసతి, భూమి అనుకూలత ఉన్న రైతులు ఆయిల్‌పామ్ సాగును చేపట్టి ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు మెరుగైన ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలని అధికారులు తెలిపారు.
కార్యక్రమంలో ఏఈవో రాకేష్, కన్కల్ గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# బిజినెస్

# రెండోరోజూ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్..

## - సెన్సెక్స్ 187 పాయింట్లు పతనం

భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు కూడా నష్టాల్లోనే ముగిశాయి. బుధవారం సెన్సెక్స్ 187 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 35 పాయింట్లు నష్టపోయింది. 30 షేర్ బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 78,263.33 పాయింట్ల వద్ద లాభాల్లోనే ప్రారంభమైంది. కానీ, ఆ తర్వాత నష్టాల్లో సాగి, నష్టాల్లోనే ముగిసింది. అత్యధికంగా 78,263.33 పాయింట్లను చేరుకోగా, అత్యల్పంగా 77,497.93 పాయింట్లకు పడిపోయింది. ఒకే రోజు 765.51 పాయింట్ల నష్టాన్ని కనబర్చింది. చివరకు 187.90 పాయింట్లు (0.24 శాతం) నష్టంతో 77,966.35 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా నష్టాల బాటలోనే సాగింది. నిఫ్టీ 35.75 పాయింట్లు (0.15 శాతం) నష్టంతో 24,435.95 వద్ద ముగిసింది.అయితే, బ్రాడర్ మార్కెట్ మిశ్రమ ఫలితాలతో ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 31.16 పాయింట్లు (0.17 శాతం) లాభపడగా, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 0.39 శాతం లాభపడింది. మిడిల్ ఈస్ట్ యుద్ధం, అంతర్జాతీయ పరిణామాలు, క్రూడాయిల్ ధర పెరగడంతోపాటు టాటా గ్రూప్ స్టాక్స్ భారీ





అమ్మకాలకు పాల్పడటంతో మార్కెట్ నష్టాల బాటలో సాగింది. టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ రాజీనామా అంశం మార్కెట్‌పై దుష్ప్రభావం చూపింది. దీంతో టీసీఎస్ షేర్లు 4 శాతానికిపైగా నష్టపోయాయి. బీఎస్ఈ 30 షేర్ ఇండెక్స్‌లో ఎస్బీఐ, అల్ట్రా సిమెంట్, పవర్ గ్రిడ్, భారతి ఎయిర్‌టెల్, రిలయన్స్ సంస్థల షేర్లు లాభాల్లో సాగాయి. ఏసియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్‌టెక్, అదానీ పోర్ట్స్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 89 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర రూ.4,417.97 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రూపాయితో డాలర్ మారకం విలువ 95.33గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లకు సంబంధించి ఆసియా మార్కెట్లు ఎక్కువగా లాభాల్లోనే కొనసాగాయి. దక్షిణ కొరియాకు చెందిన కోస్పి ఏకంగా 4.59 శాతం పెరిగింది. జపాన్ నిక్కీ 225 పాయింట్లు పెరిగింది. షాంగై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్ కూడా లాభాల్లోనే ముగిసింది. హాంకాంగ్‌కు చెందిన సెంగ్ ఇండెక్స్ మాత్రం నష్టాల్లో ముగిసింది. అమెరికా మార్కెట్లు కూడా బుధవారం నష్టాల్లోనే ముగిశాయి.

## టీవీఎస్ అపాచీ బైకుల ధరల పెంపు!



ప్రముఖ తయారీ సంస్థ టీవీఎస్ అపాచీ RTR 160 2V, 4V స్పోర్టీ బైక్ శ్రేణిపై స్వల్పంగా ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ ధరల పెంపుతో కొనుగోలుదారులపై మరింత భారం పడనుంది. టీవీఎస్ అపాచీ RTR 160 2V సిరీస్‌లో అత్యవసర వేరియంట్లపై సుమారు ఐదు వందల రూపాయల వరకు ధర పెరిగింది. టీవీఎస్ అపాచీ RTR 160 4V మోడల్‌లో వేరియంట్‌ను బట్టి ఈ పెంపు భిన్నంగా అమలు చేయబడింది. డ్యూయల్ ఛానల్ ఏబీఎస్‌తో కూడిన యూఎస్‌డీ వేరియంట్‌పై గరిష్టంగా ఆరు వందల రూపాయల వరకు పెరిగింది.

## ఫోక్స్‌వ్యాగన్ వర్టస్ స్పెషల్ ఎడిషన్‌లో కొత్త ఫీచర్లు



ప్రముఖ బ్రాండ్ ఫోక్స్‌వ్యాగన్, వర్టస్ సెడాన్ నాలుగేళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని సరికొత్త హంగులతో యానివర్సరీ ఎడిషన్‌ను మార్కెట్లోకి తెచ్చింది. 360 డిగ్రీల కెమెరా, వెంటిలేటెడ్ సీట్లు, 10-అంగుళాల టచ్‌స్క్రీన్ వంటి అధునాతన ఫీచర్లు ఉన్నాయి. 1.5 లీటర్ టీఎస్ఐ టర్బో-పెట్రోల్ ఇంజిన్‌తో 7-స్పీడ్ డీఎస్‌జీ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో వస్తున్న ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ వంటి భద్రతా ఫీచర్లున్నాయి. కేవలం 150 యూనిట్లు మాత్రమే అందుబాటులో ఉన్న ఈ కారు ధర సుమారు రూ.19.20 లక్షలు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

బంగారం ధరలు వినియోగదారులకు మళ్లీ షాక్ ఇచ్చాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,040 పెరిగి రూ.1,54,860కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.950 ఎగిసి రూ.1,41,950 పలుకుతోంది. కేజీ వెండి ధర రూ.2,60,100 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో నగరాన్ని బట్టి వీటి ధరల్లో స్వల్ప తేడాలు ఉండొచ్చు.



# కుల్‌దీప్‌ను సరిగ్గా హ్యాండిల్ చేయండి..

భారత స్టార్ చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ సరిగ్గా ఉపయోగించుకోవట్లేదనే ఆందోళన మాజీ క్రికెటర్లలో తీవ్రమవుతోంది. 15 మందిలో ఉంటున్నప్పటికీ అతడికి తుది జట్టులో మాత్రం ఆడే అవకాశం రావట్లేదు. ఇటీవల ఇంగ్లాండ్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లోనూ అతడు బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఈ నేపథ్యంలో శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ముందు కుల్‌దీప్‌ను ఉద్దేశించి.. టీమిండియా మాజీ స్పిన్నర్ మురళీ కార్తిక్ కీలక వ్యాఖ్యలు చేశాడు.రోహిత్ శర్మ, ద్రవిడ్ హయాంలో కుల్‌దీప్‌ను ఒక అసలైన మ్యాచ్ విన్నర్‌గా చూస్తూ పూర్తి స్వేచ్ఛ, భరోసా ఇచ్చారని గుర్తు చేశాడు. ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం అదే బాటలో ఈ స్పిన్నర్ విషయంలో అలాంటి నిర్ణయాలే తీసుకోవాలని హితవు పలికాడు. కాగా రాహుల్ ద్రవిడ్ కోచింగ్ హయాంలో (2021 నవంబర్ నుంచి 2024 జూన్ వరకు) కుల్‌దీప్ అన్ని ఫార్మాట్లలో కలిపి నెలకు సగటున 2 మ్యాచ్‌ల చొప్పున 60 మ్యాచ్‌లు ఆడాడు. అయితే గంభీర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ సగటు నెలకు 1.5 మ్యాచ్‌లకు (38 మ్యాచ్‌లు) పడిపోయింది. ముఖ్యంగా ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో కుల్‌దీప్‌ను కాదని నలుగురు పేసర్లతో బరిలోకి దిగడం అతని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా




మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. కుల్‌దీప్ పట్ల ప్రస్తుత మేనేజ్‌మెంట్ వ్యవహరిస్తున్న తీరుపై సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా తన యూట్యూబ్ ఛానెల్‌లో బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.గంభీర్ హయాంలో బౌలింగ్ పదును కంటే బ్యాటింగ్ డెప్త్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంపై మురళీ కార్తీక్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. టెస్టు మ్యాచ్ గెలవాలంటే ప్రత్యర్థి 20 వికెట్లు తీయడం అత్యంత కీలకమని వ్యాఖ్యానించాడు. కేవలం బ్యాటింగ్ డెప్త్ కోసం బౌలింగ్‌ను బలహీనపర్చకూడదని పేర్కొన్నాడు. కుల్‌దీప్ బ్యాట్‌తో ఏమీ అసమర్థుడు కాదని, నైట్‌వాచ్‌మన్‌గా ఎన్నోసార్లు ఎక్కువ సేపు క్రీజులో నిలబడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశాడు. జడేజా, అశ్విన్ వలె భారీ హిట్టింగ్ చేయలేకపోయినా, ఒక ప్రామాణిక స్పిన్ బౌలర్‌గా ప్రపంచంలో ఎక్కడైనా వికెట్లు తీయగల సత్తా కుల్‌దీప్‌కు ఉందని కొనియాడాడు. తుది జట్టులో తన స్థానం ఖాయమనే భరోసా కల్పించినపుడే ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారని ఈ సందర్భంగా మురళీ కార్తిక్ చెప్పుకొచ్చాడు.

# భారత గడ్డపై టీమిండియాకు ఆతిథ్యం ఇవ్వనున్న అఫ్గానిస్థాన్..

**భారత్-అఫ్గాన్ టీ20 షెడ్యూల్ విడుదల**

**సెప్టెంబర్ 13 నుంచి 3 మ్యాచ్‌ల సిరీస్ షురూ**

**ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో మ్యాచ్‌లు**


భారత్, అఫ్గానిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య మరో రసవత్తర సమరానికి రంగం సిద్ధమైంది. అఫ్గానిస్థాన్ హోస్ట్ చేసే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ఢిల్లీలోని ప్రతిష్టాత్మక అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం ఆతిథ్యమివ్వనుందని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు, బీసీసీఐ సంయుక్తంగా వెల్లడించాయి. సెప్టెంబర్ 13న తొలి టీ20, సెప్టెంబర్ 15న రెండో టీ20, సెప్టెంబర్ 17న మూడో టీ20 మ్యాచ్‌లు ఒకే వేదికపై జరగనున్నాయి. అఫ్గానిస్థాన్ తమ స్వదేశీ సిరీస్‌లను భారత్, యూఏఈలలో ఆడుతున్న నేపథ్యంలో, ఈ ద్వైపాక్షిక సిరీస్‌కు భారత్‌నే హోస్ట్ వేదికగా ఎంచుకుంది.అఫ్గానిస్థాన్‌లో క్రికెట్ అభివృద్ధికి బీసీసీఐ ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ తెలిపారు. నాణ్యమైన ప్రత్యర్థి జట్లతో ద్వైపాక్షిక



మ్యాచ్‌లు ఆడటం వల్ల అఫ్గాన్ ఆటగాళ్లకు అంతర్జాతీయ స్థాయిలో విలువైన అనుభవం లభిస్తుందని పేర్కొన్నారు. భారత అభిమానుల్లో అఫ్గాన్ ఆటగాళ్లకు ఉన్న ఆదరణ ఇరు దేశాల క్రికెట్ అనుబంధాన్ని మరింత బలోపేతం చేసిందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా పేర్కొన్నారు. 2018లో అఫ్గాన్ తొలి చారిత్రక టెస్టుకు ఆతిథ్యమిచ్చిన భారత్, ఇటీవలే జూన్‌లో టెస్ట్, వన్డే సిరీస్‌లను నిర్వహించిన సంగతిని ఆయన గుర్తుచేశారు. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రోహన్ జైట్లీ ఈ సిరీస్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఇరు జట్లకు అత్యుత్తమ వసతులు కల్పిస్తామని, ఢిల్లీ క్రికెట్ అభిమానులకు ఈ మూడు టీ20 మ్యాచ్‌లు సరికొత్త వినోదాన్ని అందిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సిరీస్ అఫ్గానిస్థాన్ క్రికెట్‌కు ఎంతో కీలకమని ఏసీబీ చైర్మన్ మిర్వైస్ అష్రఫ్ పేర్కొన్నారు. బీసీసీఐతో ఉన్న దీర్ఘకాలిక సంబంధాల్లో ఇది మరో కీలక ముందడుగు అని, భారత్ వేదికగా ఈ సిరీస్ నిర్వహించడం ద్వారా వాణిజ్య, సాంకేతిక, క్రీడా రంగాల్లో తమకు ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కాగా బీసీసీఐ, ఏసీబీ ప్రకటనతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు షాక్ తగిలినట్లయింది. ఎందుకంటే ఆ దేశ క్రికెట్ బోర్డు.. తమతో సిరీస్ ఆడేందుకు భారత్.. బంగ్లాదేశ్ వస్తుందని ఆశలు పెట్టుకుంది. కానీ తాజా షెడ్యూల్ ప్రకటన చూస్తే.. బంగ్లాదేశ్ పర్యటనకు తాము వెళ్లడం లేదని బీసీసీఐ చెప్పేసినట్లయింది.

# స్పోర్ట్స్

## పెళ్లి చేసుకున్న ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రోనాల్డో



**లిస్బన్**

పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రోనాల్డో పెళ్లి చేసుకున్నాడు. పదేళ్లుగా కలిసి జీవిస్తున్న తన ప్రియురాలు జార్జియానా రోడ్రిగేజ్‌ను అతను మ్యారేజ్ చేసుకున్నాడు. ఆ జోడీ ఇప్పుడు అధికారికంగా భార్యాభర్తలు అయ్యారు. రాజధాని లిస్బన్‌కు సమీపంలో ఉన్న కాస్‌కేయస్ అనే కోస్టల్ పట్టణంలో పెళ్లి వేడుక జరిగింది. ఈ మ్యారేజీకి అతని అయిదుగురు పిల్లలు కూడా హాజరయ్యారు. రింగులు మార్చుకున్న పిక్స్‌ను ఆ ఇద్దరూ తమ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లలో పోస్టు చేశారు.మాడ్రిడ్‌లో కలుసుకున్న ఆ జోడీ గత పదేళ్లుగా కలిసి ఉంటోంది. క్రిస్టియానో రోనాల్డో వయసు 41 ఏళ్లు. అయిదు సార్లు అతను బెస్ట్ ఫుట్‌బాల్ ప్లేయర్ అవార్డును గెలుచుకున్నాడు. క్రీడారంగంలో హై ప్రొఫైల్ స్టార్‌గా నిలిచాడు. ఇటీవల అమెరికా వేదికగా జరిగిన ఫుట్‌బాల్ వరల్డ్‌కప్‌లోనూ అతను ఆడాడు. రికార్డు స్థాయిలో ఆరోసారి అతను వరల్డ్‌కప్‌లో ప్రాతినిధ్యం వహించాడు.



## గ్లామర్ డోస్ పెంచేసిన కళ్యాణి ప్రియదర్శన్.. కుర్రాళ్లు ఫ్లాట్

# మాస్ మహారాజా రవితేజ 'ఇరుముడి' ట్రైలర్ వచ్చేసింది..

### ఆగస్టు 21న గ్రాండ్ రిలీజ్!




మాస్ మహారాజా రవితేజ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ఇరుముడి' ట్రైలర్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలోని ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించిన ప్రత్యేక లాంచ్ ఈవెంట్‌లో చిత్ర యూనిట్ ఈ ట్రైలర్‌ను విడుదల చేసింది.ట్రైలర్ ఆద్యంతం సినిమాపై భారీ అంచనాలను పెంచేలా ఉంది. రవితేజను ఇప్పటివరకు ఎన్నడూ చూడని సరికొత్త డిఫరెంట్ వేరియేషన్‌లో ఈ చిత్రంలో చూపించబోతున్నట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఒకవైపు అదిరిపోయే మాస్ యాక్షన్ ఎలిమెంట్స్, మరోవైపు తండ్రీకూతుళ్ల మధ్య ఉండే హృదయానికి హత్తుకునే ఎమోషనల్ బాండింగ్, అలాగే కథకు తగ్గట్టుగా జోడించిన డివైన్ టచ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, బేబీ నక్షత్ర, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు అద్భుతమైన బాణీలు అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్ మరియు టీ-సిరీస్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా, ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 21న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

# జాన్వీ కపూర్ పర్సనాలిటీ రైట్స్ కేసు..


### అసభ్యకర కంటెంట్ తొలగించాలంటూ ఢిల్లీ హైకోర్టు ఆదేశం!

ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల (పర్సనాలిటీ రైట్స్) పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, AI ద్వారా సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారం చేస్తున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూప్ జైరామ్ భంభాని కీలక ఆదేశాలు జారీ చేశారు. అసభ్యకరంగా ఉన్న కంటెంట్‌ను, అలాగే ఎవరైనా ఆమె పేరును వాణిజ్యపరంగా దుర్వినియోగం చేస్తుంటే ఆ పోస్టులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పర్సనాలిటీ రైట్స్ అనే భావనకు ఒక సరైన హద్దు ఉండాలని, సెలబ్రిటీల హక్కులను రక్షించడంతోపాటు భావప్రకటన స్వేచ్ఛను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అన్ని ఫ్యాన్ పేజీలపై ఒకేసారి నిషేధం విధించలేమని కోర్టు పేర్కొంది. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా డబ్బు సంపాదనే లక్ష్యంగా ఎవరైనా ఆమె పేరును వాడుకుంటేనే కచ్చితంగా చర్యలు తీసుకోవచ్చునని, అయితే అన్ని ఫ్యాన్ పేజీలను నేరపూరితమైనవిగా పరిగణించలేమని తెలిపారు. కొందరు వ్యంగ్యంగా లేదా విమర్శనాత్మక ధోరణిలో కూడా పోస్టులు చేసే అవకాశం ఉందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఈ కేసులో మెటా తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ తరఫున ఇప్పటికే 4,000కు పైగా యూఆర్ఎల్‌లను సమర్పించారని, అయితే ఆ కంటెంట్ అంతా ఒకేలా అభ్యంతరకరంగా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో, ఆరోపణలు ఎదుర్కొంటున్న కంటెంట్‌ను స్పష్టమైన వర్గాలుగా విభజించి తదుపరి విచారణకు కోర్టు ముందుంచాలని పిటిషనర్ తరఫు న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు. గతంలో కూడా పలువురు ప్రముఖ నటీనటులు, క్రీడాకారులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే



# ఇండియన్ బాక్సాఫీస్ వద్ద 'స్పైడర్ మ్యాన్' విధ్వంసం..

### 12 రోజుల్లోనే రూ. 500 కోట్ల కలెక్షన్స్!





హాలీవుడ్ సూపర్ హీరో ఫ్రాంచైజీ 'స్పైడర్ మ్యాన్' సిరీస్ నుంచి వచ్చిన తాజా చిత్రం 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త వసూళ్లతో దూసుకుపోతోంది. టామ్ హాలండ్, జెండాయా జంటగా నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగానే కాకుండా, మన దేశంలోనూ ఊహించని రీతిలో వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 12,000 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం, ఇండియన్ బాక్సాఫీస్ వద్ద కూడా అదే జోరును ప్రదర్శిస్తోంది. తాజాగా ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళ, ఇంగ్లీష్ భాషల్లో కలిపి భారతీయ మార్కెట్‌లో రూ. 500 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది.దీంతో మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ సినిమాలకు భారతదేశంలో ఉన్న క్రేజ్ మరోసారి నిరూపితమైంది. వీకెండ్‌లోనే కాకుండా వీక్‌డేస్‌లో కూడా థియేటర్లు హౌస్‌ఫుల్ బోర్డులతో కళకళలాడుతున్నాయి. రెండో వారంలోనూ వసూళ్ల జోరు ఏమాత్రం తగ్గకపోగా, మొత్తం గ్రాస్ కలెక్షన్లు త్వరలోనే రూ. 520 కోట్లకు చేరుకుంటాయని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. త్వరలో కొన్ని కొత్త చిత్రాలు విడుదల కానున్నప్పటికీ, వాటిని తట్టుకుని ఈ సినిమా ఫుల్ రన్‌లో సులభంగా రూ. 600 కోట్ల గ్రాస్ మరియు రూ. 500 కోట్ల నెట్ వసూళ్లను సాధిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు భారతదేశంలో ఈ సినిమాను దాదాపు 1.7 కోట్ల మంది ప్రేక్షకులు వీక్షించారు. త్వరలోనే ఈ సంఖ్య 2 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గతంలో మన దేశంలో హాలీవుడ్ నుంచి కేవలం 'టైటానిక్', 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' చిత్రాలను మాత్రమే 2 కోట్ల మందికి పైగా థియేటర్లలో చూశారు. ఇప్పుడు 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' కూడా ఆ అరుదైన రికార్డుకు చేరువలో దూసుకుపోతోంది. ఈ విజయంతో ట్రేడ్ పండితులు దీన్ని 'ఆల్ టైమ్ బ్లాక్‌బస్టర్'గా ప్రకటించారు.

# వెండితెరపైకి అసలైన నేర సామ్రాజ్యం..

### అంచనాలు పెంచేస్తున్న 'మిర్జాపూర్: ది మూవీ' ట్రైలర్!

భారతీయ ఓటీటీ చరిత్రలో సంచలనం సృష్టించడంతో పాటు అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించేందుకు సిద్ధమైంది. అమెజాన్ ఎమ్‌జీఎం స్టూడియోస్ మరియు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై రితేష్ సిధ్వాని, ఫర్హాన్ అక్తర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 04న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రానికి గుర్‌మీత్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా, సిరీస్‌లో అదరగొట్టిన ప్రధాన నటీనటులందరూ మళ్లీ పెద్ద తెరపై తమ విశ్వరూపం చూపించడానికి వస్తున్నారు.సింహాసనం అనేది రాజకీయాల ద్వారా రాదు, అలా అని వంశపారంపర్యంగానూ రాదు... కేవలం బాహుబలం ఉంటేనే సింహాసనం దక్కుతుంది అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ఆకట్టుకుంటుంది. ఓటీటీలో వెబ్ సిరీస్‌గా ప్రేక్షకులను అలరించిన ఈ నేర ప్రపంచాన్ని, మరింత భారీ హంగులతో, అత్యున్నత నిర్మాణ విలువులతో వెండితెర కోసం మలిచారు. గతంలో సిరీస్‌లో మరణించినట్లు చూపించిన మున్నా భయ్యా (దివ్యేందు) పాత్ర ఈ చిత్రంలో మళ్లీ రీఎంట్రీ ఇస్తుండటం అభిమానులకు అసలైన విందుగా మారనుంది. ఇక మిర్జాపూర్ సింహాసనం కోసం జరిగే పోరులో కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డూ పండిట్ (అలీ ఫజల్) మరియు మున్నా భయ్యా మధ్య జరిగే రక్తపాతంతో కూడిన పోరాటం ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, దివ్యేందులతో పాటు శ్వేతా త్రిపాఠి, రసికా దుగ్గల్, అభిషేక్ బెనర్జీ, జితేంద్ర కుమార్, రవి కిషన్ మరియు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com